www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం    తెలుగు దినపత్రిక

సంపుటి - 2    సంచిక -301    గురువారం 16 జనవరి 2025    ఎడిటర్ : మారేపల్లి అశోక్    పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## నెలాఖరులోగా పదవుల భర్తీ

నామినేటెడ్ పదవుల భర్తీకి నిర్ణయం

త్వరలో పూర్తిస్థాయిలో పిసిసి కార్యవర్గం

ఏర్పాటు కష్టపడి పని చేసే నిజమైనకార్యకర్తలకే డిసిసి అధ్యక్ష పదవి

త్వరలో రాహుల్ రాష్ట్ర పర్యటన



## ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించండి

**ఏపీతో నీటి కేటాయింపులకు సంబంధించి రేవంత్ రెడ్డి ఆదేశాలు!**


నీటి పారుదల శాఖపై సీఎం సమీక్ష

వివిధ ప్రాజెక్టులపై అభ్యంతరాలు చెబుతూ చంద్రబాబు సహా పలువురికి లేఖలు రాయాలని సూచన

పోలవరం వల్ల భద్రాచలం ముంపునకు గురయ్యే అవకాశంపై అధ్యయనం చేయించినట్లు వెల్లడి

/జనవరి15ప్రజావినికిడి:
రాష్ట్రానికి నీటి కేటాయింపుల విషయంలో బలమైన వాదనలు వినిపించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం ఈరోజు నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మిగతాది 2లో...





2లో


## తెలుగు రాష్ట్రాలకు హైకోర్టు జడ్జిలుగా ఆరుగురి పేర్లు సిఫార్సు చేసిన కొలీజియం

తెలంగాణకు నలుగురి పేర్లు సిఫార్సు

ఏపీ హైకోర్టుకు ఇద్దరి పేర్లు సిఫార్సు

## స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబుకు సుప్రీంలో ఊరట

- స్కిల్ డెవలప్ మెంట్ కేసులో బెయిల్ పై ఉన్న చంద్రబాబు
- ఆ బెయిల్ రద్దు చేయాలంటూ గత ప్రభుత్వం పిటిషన్
- పిటిషన్ ను కొట్టేసిన జస్టిస్ బేలా ఎం త్రివేది బెంచ్




న్యూఢిల్లీ, జనవరి15ప్రజావినికిడి:
స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఏపీ సీఎం చంద్రబాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆయన బెయిల్ రద్దు చేయాలంటూ గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఇప్పటికే చార్జిషీట్ దాఖలైన నేపథ్యంలో తాము కల్పించుకోలేమని పేర్కొంది. అయితే, అవసరమైన సందర్భంలో విచారణకు సహకరించాలని సీఎం చంద్రబాబు తరఫు లాయర్ కు సూచించింది. ఈమేరకు జస్టిస్ బేలా ఎం త్రివేది ఆధ్వర్యంలోని సుప్రీం బెంచ్ బుధవారం తీర్పు వెలువరించింది. వైసీపీ హయాంలో నాటి ప్రతిపక్ష నేతమిగతాది 2లో...

## ఈడీ ఎదుట విచారణకు హాజరుకానున్న కేటీఆర్

ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో ఆరోపణలు

ఈ నెల 7న నోటీసులు జారీ చేసిన ఈడీ

ఉదయం గం.10.30కు ఈడీ కార్యాలయానికి చేరుకోనున్న కేటీఆర్




న్యూఢిల్లీ,జనవరి15ప్రజావినికిడి:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈడీ ఎదుట విచారణకు హాజరు కానున్నారు. ఫార్ములా ఈ-కార్ రేసులో కేటీఆర్‌కు హైకోర్టులో, ఈరోజు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఈ క్రమంలో ఆయన ఈడీ మిగతాది 2లో...

## ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశద్రోహమే : రాహుల్ గాంధీ




అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపన రోజునే నిజమైన స్వాతంత్య్రం వచ్చిందన్న మోహన్ భగవత్

దేశ ప్రజలను అవమానించారన్న రాహుల్ గాంధీ

ఇలాంటి పిచ్చి మాటలు కట్టిపెట్టాలని హితవు

2లో




## నౌకాదళం మరింత బలోపేతం

**యుద్ధనౌకలను జాతికి అంకితం చేసిన మోడీ**

నేవీలోకి 2 యుద్ధ నౌకలు, ఒక జలాంతర్గామి

ముంబైలో భారత నావికాదళ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని

దేశ చరిత్రలో ఇదేప్రథమమని వెల్లడి..

నేవీ సిబ్బందికి అభినందనలు

2లో

భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు.




చీకుర్తి సుదర్శన్, మామిడిపల్లి గ్రామ యువకుల & వాలిబాల్ అసోసియేషన్ మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో
5వ రాష్ట్ర స్థాయి వాలిబాల్ టోర్నమెంట్ - 2025
Open to all volleyball tournament
మజీద్ మామిడిపల్లి యూత్ వాలిబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలియజేయునది ఏమనగా ప్రాథమిక పాఠశాల వాలిబాల్ గ్రౌండ్, గ్రామం మజీద్ మామిడిపల్లి, మండలం నందిగామ, జిల్లా రంగారెడ్డి నందు రాష్ట్ర సాయి వాలిబాల్ క్రీడా ఉత్సవాలు నిర్వహించుటకు నిర్ణయించబడినది. కావున టోర్నమెంట్ ని విజయవంతం చేయగలరని మనవి.

తేది: 18 మరియు 19 జనవరి 2025

| ఓపెన్ టు ఆల్ విభాగం | రూరల్ విభాగం |
|---|---|
| మొదటి బహుమతి 50,000/- | మొదటి బహుమతి 20,000/- |
| రెండో బహుమతి 25,000/- | రెండో బహుమతి 10,000/- |
| మూడో బహుమతి 10,000/- | మూడో బహుమతి 5,000/- |

1. ఎంట్రీ ఫీస్ 300/-
2. 18-01-2025 ఉ॥ 10:00 గంటలకు వచ్చిన జట్లకు ఎంట్రీ ఫీస్ ఉండదు.
3. నిర్ణయిత సమయంలో రాని జట్లు క్రాస్ చేయబడును.
4. ఒక జట్టులో ఆడిన ఆటగాడికి వేరే జట్టులో అవకాశం ఉండదు.
5. వీక్షకులకు మరియు క్రీడాకారులకు భోజన సౌకర్యం కలదు.
6. ప్రతి ఆటగాడు యూనిఫామ్ ధరించి పోటీల్లో పాల్గొనగలరు.
7. రూరల్ విభాగంలో పాల్గొన ఆటగాళ్ళు సొంత గ్రామానికి ఆధార్ కార్డ్ తప్పనిసరి.
8. రూరల్ విభాగంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ మరియు రంగారెడ్డి జిల్లాలోని క్రీడాకారులకు మాత్రమే అనుమతి.
9. ఎంపైర్ మరియు ఆర్గనైజింగ్ నిర్ణయం తుది నిర్ణయం. ఆటగాళ్ళు ఈ విషయంలో నిర్వాహకులకు సహకరించవలెను.
10. రెండు రోజుల వాలిబాల్ టోర్నమెంట్ కావున సకాలంలో విచ్చేయగలరు.





ఆర్గనైజర్స్
ఏ. మహేష్ 8328425794, ఏ. శ్రీధర్ 9948393155
షఫీ 9948631724, వినయ్ 6303992124
రవి 9542208552

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# నౌకాదళం మరింత బలోపేతం

## యుద్ధనౌకలను జాతికి అంకితం చేసిన మోడీ

**నేవీలోకి 2 యుద్ధ నౌకలు, ఒక జలాంతర్గామి**

**ముంబైలో భారత నావికాదళ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని**

**దేశ చరిత్రలో ఇదేప్రథమమని వెల్లడి..**

**నేవీ సిబ్బందికి అభినందనలు**






ముంబయి,జనవరి15ప్రజావినికిడి:
భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది' అని వివరించారు. 'సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.ఐఎన్ఎస్ సూరత్.. పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం.ఐఎన్ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు. ఐఎన్ఎస్ వాఘ్‌షీర్.. పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు.

# హైకోర్టు సిజెగా సుజయ్ పాల్



హైదరాబాద్:జనవరి15ప్రజావినికిడి:
తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్‌పాల్‌కు సిజెగా బాధ్యతలు అప్పగిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే బాంబే హైకోర్టు సిజెగా బదిలీ అయ్యారు. 1964 జూన్ 21న జన్మించిన జస్టిస్ సుజయ్‌పాల్ బీకాం, ఎంఏ, ఎల్ఎల్‌బీ పూర్తిచేసి 1990లో మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. పలు బ్యాంకులు, మానవ హక్కుల కమిషన్, బోర్డులకు సేవలు అందించిన ఆయన 2011 మే 27న మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా 2014 ఏప్రిల్ 14న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసుతో 2024 మార్చి 21న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. తాజాగా ఆయన హైకోర్టు సిజెగా నియమితులయ్యారు.
కాగా తెలంగాణ హైకోర్టుకు మరో నలుగురు కొత్త న్యాయమూర్తులు నియామకం కానున్నారు. వీరిలో జస్టిస్ రేణుక, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు, జస్టిస్ తిరుమల దేవి, జస్టిస్ మధుసూదన్‌రావు ఉన్నారు. వీరి నలుగురి పేర్లను సుప్రీంకోర్ట్ కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసింది. ఎపి హైకోర్టుకు హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు పేర్లు సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. జ్యూడీషియల్ ఆఫీసర్ల కోటాలో మొత్తంగా ఈ ఆరుగురి పేర్లను తెలంగాణ, ఎపి హైకోర్టులకు కొలీజియం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.

# ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశద్రోహమే

**మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి**

**రామమందిర నిర్మాణం రోజే నిజమైన స్వాంత్ర్యం అంటారా**

**కాంగ్రెస్ ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవంతో రాహుల్ విమర్శలు**




న్యూఢిల్లీ,/జనవరి15ప్రజావినికిడి: :అయోధ్యలో రామమందిరం ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. వీటిని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. తాజాగా ఆ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భాగవత్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయని అన్నారు. దిల్లీలో కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. దీనికి ఇందిరాభవన్ గా నామకరణం చేశారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ చీఫ్‌పై ధ్వజమెత్తారు. 'దేశంలో రెండు సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోంది. ఒకటి మా రాజ్యాంగ సిద్ధాంతం, మరొకటి ఆర్ఎస్ఎస్ భావజాలం. 1947లో దేశానికి స్వాతంత్ర్యం రాలేదంటూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ దేశ ప్రజలందరినీ అవమానించారు. బ్రిటీష్ వారిపై పోరాడిన యోధులందరినీ ఆయన కించపరిచారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి. ఇకనైనా ఇలాంటి పిచ్చి మాటలు వినడం ఆపాలి' అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ నేతలు తమ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని ఆయన ఈసందర్భంగా గుర్తుచేశారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేవారిని ఆపగలిగేది తమ పార్టీ మాత్రమేనని అన్నారు. తమ పోరాటంలో న్యాయం ఉందని, దాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ తీరుపైనా రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల సమయానికి మహారాష్ట్రలో ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. దానికి సంబంధించిన సమాచారం ఇచ్చేందుకు ఈసీ నిరాకరిస్తోంది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం ఈసీ బాధ్యత. మన ఎన్నికల వ్యవస్థలో తీవ్రమైన సమస్యలు ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. అనంతరం నూతన ప్రధాన కార్యాలయం గురించి స్పందిస్తూ.. ఈ కొత్త భవనం కాంగ్రెస్ కార్యకర్తల రక్తంతో రూపుదిద్దుకుంది. ఇది ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు చెందుతుందని పేర్కొన్నారు. ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభమైంది. బుధవారం ఉదయం పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నూతన భవనంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ భవనానికి ఇందిరాభవన్‌గా నామాకరణం చేశారు. నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, కెవెస్ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం 1947లో రాలేదని, రామ్ మందిర్ నిర్మాణం జరిగినప్పుడే వచ్చిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారని, దేశంలో రెండు భావజాలాలు ఉన్నాయని, అందులో ఒకటి రాజ్యాంగబద్ధమైన భావజాలం తమదని, మరొకటి ఆర్ఎస్ఎస్ భావజాలమని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ భావజాలంలో పెద్ద, చిన్న కులాలు, తర తమ బేధాలు ఉండవని, రాజ్యాంగంలో అదే రాసి ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్‌లో పూర్తిగా కేంద్రీకృతమైన విధానాలు, నిర్ణయాలు ఉంటాయన్నారు. మోహన్ భగవత్ రాజ్యాంగం చెల్లుబాటు కాదని చెబుతున్నారని, బ్రిటీష్ మీద జరిగిన పోరాటాన్ని గుర్తించడం లేదని విమర్శించారు. వారికి త్రివర్ణ పతాకంపై గౌరవం లేదని, రాజ్యాంగ విలువలపై నమ్మకం లేదని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ భావజాలం ఇవాల్టిదో.. నిన్నటిదో కాదని.. వేల సంవత్సరాల ఆర్ఎస్ఎస్ ఐడియాలజీని వ్యతిరేకిస్తూ వేల ఏళ్లుగా మా ఐడియాలజీ కొనసాగుతూ వచ్చిందని అన్నారు. గురునానక్, గౌతమ బుద్ధుడు, కృష్ణుడు.. వీళ్లంతా ఆర్ఎస్ఎస్ ఐడియాలజీనా.. అని ప్రశ్నించారు. ఈ కొత్త భవనం కాంగ్రెస్ భావజాలానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ భవనంలో ఉన్న అందరూ ఆ భావజాలాన్ని కాపాడేవారేనని.. బీజేపీకి లొంగిపోయేవారు కాదని అన్నారు. ఈ భవంతి బయట మిలియన్ల కొద్దీ ప్రజలు మన భావజాలానికి మద్దతుగా ఉన్నారని, ఈ భావజాలం దేశం నలుమూలలకు మరింతగా విస్తరించాలని రాహుల్ గాంధీ పిలుపిచ్చారు. ఆ తర్వాత ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యాలయం గురించి స్పందిస్తూ.. ఈ కొత్త భవనం పార్టీ కార్యకర్తల రక్తంతో రూపుదిద్దుకుంది అన్నారు.. ఇది ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు చెందుతుంది అని రాహుల్ గాంధీ వెల్లడించారు.

# స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబుకు సుప్రీంలో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబుపై స్కిల్ డెవలప్ మెంట్ కేసు నమోదు చేసి జైలుకు పంపిన విషయం తెలిసిందే. ఈ కేసులో జైలుకు వెళ్లిన చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. దీనిపై వైసీపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వైసీపీ దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు తాజాగా బుధవారం విచారించింది. ఈ కేసులో చార్జిషీట్ కూడా దాఖలైన నేపథ్యంలో బెయిల్ రద్దు పిటిషన్ ను పరిశీలించలేమని పేర్కొంది.

## తెలుగు రాష్ట్రాలకు హైకోర్టు జడ్జిలుగా ఆరుగురి పేర్లు సిఫార్సు చేసిన కొలీజియం

(మొదటి పేజీ తరువాయి)

ఉభయ తెలుగు రాష్ట్రాలకు జడ్జిలుగా పలువురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. జ్యూడీషియల్ ఆఫీసర్ల కోటాలో తెలంగాణ హైకోర్టుకు నలుగురు, ఏపీ హైకోర్టుకు ఇద్దరి పేర్లను సిఫార్సు చేసింది.తెలంగాణ హైకోర్టుకు జస్టిస్ వై.రేణుక, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ తిరుమలదేవి, జస్టిస్ మధుసూదన్ రావు పేర్లను సిఫార్సు చేసింది. ఏపీ హైకోర్టుకు జస్టిస్ హరిహరినాథ శర్మ, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు పేర్లను సిఫార్సు చేసింది. ఇదిలా ఉండగా, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ సుజోయ్ పాల్‌ను నియమిస్తూ మంగళవారం రాష్ట్రపతి ఉత్తర్వులు ఇచ్చారు.

## రాజ్యాంగంపై ప్రమాణం చేసి..ఇలాంటి వ్యాఖ్యలా

### రాహుల్ వ్యాఖ్యలై మండిపడ్డ బిజెపి నేతల ఆగ్రహం

న్యూఢిల్లీ, జనవరి15ప్రజావినికిడి: ప్రతిపక్షం భాజపాతో మాత్రమే కాదు.. దేశంతోనూ కాంగ్రెస్ పోరాడుతోందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పలువురు కేంద్రమంత్రులు తప్పుబట్టారు. కాంగ్రెస్ అసలురూపం ఈ వ్యాఖ్యలతో బహిర్గతమైందని భాజపా జాతీయాధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా వ్యాఖ్యానించారు. దేశంపై ప్రతిపక్షం పోరాడుతోందని చెబుతున్న రాహుల్ రాజ్యాంగాన్ని పట్టుకొని ఎందుకు తిరుగుతున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన విపక్ష నేత దేశంతో పోరాడుతున్నామని చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. దిల్లీలో కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. 'ఆరెస్సెస్ వంటి మా భావజాలం వేల సంవత్సరాల నాటిది. భాజపా, ఆరెస్సెస్ దేశంలోని ప్రతి సంస్థను తమ గుప్పిట్లో పెట్టుకున్నాయి. మేము ఇప్పుడు భాజపా, ఆరెస్సెస్‌తోపాటు భారత దేశంపై కూడా పోరాడుతున్నాం' అని వ్యాఖ్యానించారు. రాహుల్ ప్రసంగంపై భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా స్పందిస్తూ ఇక దాపరికం లేదు.. కాంగ్రెస్ చేదు నిజం బయటపడిందని అన్నారు. దేశానికి తెలిసిన విషయాన్ని చెప్పినందుకు రాహుల్‌ను అభినందిస్తున్నానని వ్యాఖ్యానించారు. 'రాహుల్ గాంధీ, ఆయన చుట్టూ ఉన్నవారికి అర్బన్ నక్సల్స్‌తో సంబంధం ఉందనే విషయం అందరికీ తెలిసిందే. దేశం పరువు తీయాలని, కించపరచాలని, అప్రతిష్ఠపాలు చేయాలని వారు కోరుకుంటున్నారు. పదే పదే ఆయన చేస్తున్న పనులు ఈ నమ్మకానికి బలం చేకూర్చాయి. భారత్‌ను ముక్కలు చేసి, విభజించాలనే ఉద్దేశంతోనే ప్రతి ఒక్కటీ చేశారు.. చెప్పారు' అని ఎక్స్ వేదికగా నడ్డా మండి పడ్డారు.

## ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించండి

(మొదటి పేజీ తరువాయి)

. నీటి కేటాయింపులపై కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించాలన్నారు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలు తెలుపుతూ ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర జల్ శక్తి శాఖ, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీకీ లేఖలు రాయాలని ఆదేశించారు. ఏ నది పైన అయినా ప్రాజెక్టును నిర్మించాలంటే పొరుగు రాష్ట్రం అనుమతి తీసుకోవాలని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం మనకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల భద్రాచలం ముంపునకు గురయ్యే అవకాశంపై ఐఐటీ విద్యార్థులతో అధ్యయనం చేయించినట్లు చెప్పారు. అలాగే, తెలంగాణకు సంబంధించి పలు ప్రాజెక్టులకు అనుమతులు సాధించే దిశగా పనులు వేగవంతం చేయాలన్నారు.

## ఈడీ ఎదుట విచారణకుహాజరుకానున్న కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

విచారణకు హాజరు కావడం ఆసక్తికరంగా మారింది. ఈ కేసులో కేటీఆర్ ఇప్పటికే ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ-కార్ కేసులో నిబంధనలకు విరుద్ధంగా రూ.55 కోట్లు బదిలీ చేశారని కేటీఆర్‌పై ఆరోపణలు ఉన్నాయి.ఈ క్రమంలో ఈ నెల 7న ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది. దీంతో ఆయన రేపు ఉదయం ఈడీ ఎదుట విచారణకు హాజరు కానున్నారు. గురువారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని నందినగర్‌లో గల తన నివాసం నుంచి కేటీఆర్ ఈడీ కార్యాలయానికి బయలుదేరుతారు. ఉదయం గం.10.30లకు ఎల్బీ స్టేడియం ఎదురుగా ఉన్న ఈడీ కార్యాలయానికి చేరుకుంటారు.

## చైనీస్ మాంజాపై హైదరాబాద్ సీపీ కీలక వ్యాఖ్యలు

**చైనీస్ మాంజాను స్థానికంగా తయారు చేస్తున్నారన్న సీపీ**

**అందుకే సులభంగా లభ్యమవుతోందని వెల్లడి**

**ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లలో ఆర్డర్ చేసుకుంటే ఇంటికే వస్తుందని వ్యాఖ్య**



హైదరాబాద్:జనవరి15ప్రజావినికిడి:
చైనీస్ మాంజాపై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనీస్ మాంజా వల్ల అధిక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయనే ఆందోళనలు ఉన్నాయి. ఈ క్రమంలో సీపీ మాట్లాడుతూ... చైనీస్ మాంజాను స్థానికంగా కూడా తయారు చేస్తున్నారని, అందుకే చాలా సులభంగా లభ్యమవుతోందన్నారు. ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లో ఆర్డర్ చేసుకుంటే ఇంటికే వస్తోందన్నారు.త్వరలో ఈ-కామర్స్ గోదాముల్లో సోదాలు నిర్వహిస్తామని వెల్లడించారు. నిర్వాహకులతోనూ సమావేశమవుతామని తెలిపారు. చైనీస్ మాంజా వినియోగాన్ని అరికట్టడంలో ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. అప్పుడే చైనీస్ మాంజా వినియోగం తగ్గుతుందన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
గురువారం 16 జనవరి 2025

## బిజెపి పట్టణ అధ్యక్ష పదవి నూతనంగా రెండవసారి ఎన్నికైన బిజెపి షాద్ నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు కోరమోని హరి భూషన్ పటేల్ ని సన్మానించి

### శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య..నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ మున్సిపల్ బిజెపి కోరమోని హరి భూషన్ పటేల్ ప్రెసిడెంట్ గా ఎంపికయ్యారు.ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి అశోక్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు.సందర్భంగా శ్రీ కొరమోని హరి భూషణ్ పటేల్ నివాసంలో కలిసి ఘనంగా సన్మానించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా కోరమోని హరి భూషన్ పటేల్ మాట్లాడుతూ, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో అండగా ఉంటానని అదేవిధంగా తనపై నమ్మకముంచి నాకు మరొకమారు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# అన్ని వర్గాల ప్రజలను ఉత్సాహపరిచే పండుగ సంక్రాంతి..

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.. బీజేపీ ఆధ్వర్యంలో సి ఎస్ కె లో నిర్వహించిన కైట్ ఉత్సవాలలో పాల్గొన్న:నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
సంక్రాంతి కనుమ పండుగ ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజు షాద్ నగర్ పట్టణం సిఎస్ కె లో బీజేపీ పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కైట్ ఉత్సవాలలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య పాల్గొని కైట్ లను ఎగురవేస్తూ ఆనందోత్సవంలో మునిగిపోయారు.వారితో పాటు వంశీ కృష్ణ,శేరి విష్ణువర్ధన్ రెడ్డి,మల్చలం రాము తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్బంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,మకర సంక్రాంతి పండుగ అన్ని వర్గాల ప్రజల వారికీ ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు.
రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందే తరుణమని,పాడి పశువులను పూజించే సమయమని, కష్టసుఖాలను అందరితో పంచుకునే పర్వదినమని అన్నారు.అదేవిధంగా సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా చిన్న పెద్ద తేడా లేకుండా కైట్ లను ఎంతో ఉత్సాహంగా ఎగురావేస్తారని అన్నారు.ముఖ్యం గా వాకిట్లలో రంగు రంగుల ముగ్గులతో గొబ్బెమ్మలతో అందరిని ఆకట్టుకుంటారని అన్నారు.
సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గంలో క్రీడలు మరియు ముగ్గుల పోటీలు అదేవిదంగా కైట్ లు ఎగురవేస్తూ అన్ని వర్గాల ప్రజలు ఎంతో ఉత్సాహంగా పండుగ ను జరుపుకుంటున్నారని అన్నారు.కనుమ సందర్బంగా నియోజకవర్గ ప్రజలకు సుఖసంతోషాలు ఇవ్వాలని,తరగని అనుబంధాలతో పాడి పంటలతో సుఖంగా ఉండాలని,ఆనందోత్సవాళతో ఈ కనుమ పండుగ జరుపుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమం లో జె నర్సింహా,కుడుముల బాల్ రాజు,బాల్ రెడ్డి, గట్టొజు విజయ్,మంగ విజయ్,శ్యామ్ సుందర్,శేఖర్,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ ముఖ్య కూడలిలో ఘనంగా

# మాయావతి 69వ జన్మదిన వేడుకలు..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు భావి భారత ప్రధాని ఉక్కు మనిషి కుమారి మాయావతి 69వ జన్మదిన వేడుకలు ఎల్బీనగర్ నియోజకవర్గం లో మహనీయుల విగ్రహాల వద్ద ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు సంపత్ వేముగంటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బీసీ ఎస్సీ ఎస్టీ అణగారిన వర్గాల కు రాజ్యాధికారం ఇవ్వాలని కంకణ భద్రులై నిరంతరం పేద బడుగు బలహీన వర్గాల కోసమే రాజ్యాంగాన్ని మేనిఫెస్టుగా పెట్టుకుని పనిచేస్తున్న ఈ బహుజన్ సమాజ్ పార్టీ రాబోయే రోజుల్లో 80 శాతం ఉన్న పేద మధ్యతరగతి వాళ్ళ చేతికి రాజ్యాధికారం ఇవ్వబోతుంది ఇప్పుడిప్పుడే ప్రజలలో ఓటు చైతన్యం ఓటు విలువ రాజ్యాంగం విలువ పలు అంశాల మీద పూర్తి అవగాహన వస్తున్నది రాబోయే ఎలక్షన్స్ లలో కచ్చితంగా బీసీలకు పెద్దపీట వేసి వాళ్లను గెలిపించుకొని సమన్యాయం చేసే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ జిందాబాద్ జిందాబాద్ కుమారి మాయావతి నాయకత్వం వర్ధిల్లాలి వర్ధిల్లాలి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కోఆర్డినేటర్ ఇబ్రహీం శేఖర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్ రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్ జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు పల్నాటి రాములు వివిధ నియోజకవర్గాల నుండి అధ్యక్షులు కార్యవర్గ పదాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మీ కుటుంబానికి మీ అవసరం ఉంది.సెల్ఫోన్ తో కాదు.

### ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




**సూర్యాపేట**జనవరి15ప్రజావినికిడి: : రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మసోత్సవల్లో భాగంగా సూర్యాపేటలోని స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ స్థానిక వద్ద సెల్ ఫోన్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ, సెల్ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, వాహనాలు వేగంగా నడిపి ప్రమాదాలకు గురికావద్దని కోరారు. రహదారి నిబంధనలు ఉల్లఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సు రద్దు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల నియంత్రణ కూలిపోయి ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. అకస్మాత్తుగా ఎదురుగా ఏదైనా వస్తే వాహనంపై నియంత్రణ కొల్పోయి ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ తో వాహనదారులు ప్రాణాల పైకి తెచ్చుకుంటున్నారని ఎస్సై ఆవేదన వ్యక్తం చేశారు. మీ కుటుంబానికి మీ అవసరం ఉందని రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండి ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఎస్సై సూచించారు.ద

# హైదరాబాద్‌లో తుపాకుల విక్రయ కలకలం

## అంతరాష్ట్ర ముఠా గుట్టు రట్టు.. ఒకరి అరెస్టు

### రెండు దేశవాళీ తుపాకులు, ఒక తపంచా - 10 లైవ్ బుల్లెట్స్, మొబైల్ ఫోన్ స్వాధీనం


హైదరాబాద్ జనవరి15ప్రజావినికిడి: నగరంలో తుపాకుల విక్రయం కలకలం రేపింది. హైదరాబాద్‌లోని రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో తుపాకులు విక్రయిస్తున్న అంతరాష్ట్ర ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఉత్తరప్రదేశ్ బల్లియా జిల్లాకు చెందిన హరేకృష్ణ యాదవ్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి రెండు దేశవాళీ తుపాకులు, ఒక తపంచా, 10 లైవ్ బుల్లెట్స్, మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. హైదరాబాద్‌లోని గ్యాంగ్‌కు విక్రయించేందుకు హరికృష్ణ ఈ పిస్టల్స్ తీసుకువచ్చినట్లు పోలీసులు గుర్తించారు.
హరేకృష్ణ యాదవ్ తుపాకులను బుల్లెట్స్‌తో సహా భారీ ధరకు విక్రయించేందుకు ప్రయత్నించాడని పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. భోజ్‌పురిలో తుపాకులు కొనుగోలు చేసిన హరికృష్ణ హైదరాబాద్‌కు తీసుకువచ్చి అవసరమైన వారికి విక్రయించడానికి ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. భోజ్ పూర్‌లో తుపాకులు తయారు చేస్తున్న ముఠాను పట్టుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాం. భోజ్‌పూర్‌లో తుపాకుల తయారీ కుటీర పరిశ్రమగా మారిపో యిందని అక్కడ తుపాకులను తయారు చేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చి గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్న ముఠాను




పట్టుకునేందుకు ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేశామని రాచకొండ సిపి సుధీర్‌బాబు తెలిపారు.
నిందితుడు హరేకృష్ణ యాదవ్ ఇంటర్మీడియట్ వరకు విద్యనభ్యసించాడు. 2019లో హైదరాబాద్‌కు వచ్చి బిబి నగర్‌లో ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేశాడు. 2022లో స్వగ్రామానికి తిరిగి వెళ్లి వ్యవసాయంలో నిమగ్న మయ్యాడు. తన గ్రామం బీహార్ సరిహద్దులో ఉండటంతో అక్రమ ఆయుధ తయారీదారులతో సంబంధాలేర్పడ్డాయి. తన ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చుకునేందుకు హరేకృష్ణ యాదవ్ తక్కువ ధరకు ఆయుధాలు కొనుగోలు చేసి హైదరాబాద్‌లో అధిక ధరకు విక్రయించడానికి ప్రయత్నించాడు. బీహార్ రాష్ట్రంలోని భోజ్‌పూర్ జిల్లాకు చెందిన సంపత్ యాదవ్ వద్ద నుండి ఆయుధాలు కొనుగోలు చేశాడు. విశ్వసనీయ సమాచారంతో భువనగిరి ఎస్వోటీ, జవహరనగర్ పోలీసులు సంయుక్తంగా నిందితుడిని అరెస్టు చేశారు. ఈ కేసులో కీలక నిందితుడు సంపత్ యాదవ్ కోసం ప్రత్యేక టీమ్ దృష్టి సారించింది.

## ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచరాదు

### ముఖ్యమంత్రికి ఆర్.కృష్ణయ్య లేఖ



హైదరాబాద్ జనవరి15ప్రజావినికిడి:
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 61 సంవత్సరాల నుండి 63 లేదా 65 సంవత్సరాలకు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించినట్లు తెలుస్తోందని, ఆ ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక 16 లక్షల మంది నిరుద్యోగులు రోడ్ల మీద తిరుగుతున్నారని, ఇంకా విరమణ వయసు పెంచితే నిరుద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయనన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నిరుద్యోగులు రాత్రింబవళ్లు ఇల్లిల్లూ తిరిగి ప్రచారం చేశారని, ఇప్పుడు వారికి ఉద్యోగాలు రాకుండా చేయడం ద్రోహమే అవుతుందని అన్నారు. పదవి విరమణ వయసు పెంచితే 40 వేల మంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు కోల్పోతారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తారని హామీ ఇచ్చారని, కాని ఇంతవరకు ఆ హామీ పూర్తిగా కాకుండా ఇంకా ఉద్యోగ అవకాశాలు తగ్గించడం న్యాయం కాదన్నారు. ఉద్యోగుల పదవి విరమణ వయసు పంచితే రాష్ట్ర ప్రభుత్వానికి ఇంకా హార్దిక భారం పడుతుందన్నారు., సీనియర్ ఉద్యోగుల జీతం ఒక లక్ష నుండి మూడు లక్షల వరకు ఉందని, రిటైర్ అయిన వారి స్థానాలు భర్తీ చేస్తే కొత్తవారికి 40 నుంచి 60 వేల వరకు జీతాలు ఉంటాయని, రిటైర్ అయ్యే 40 వేల మందికి ఇచ్చే జీతంతో లక్షా యాభై వేల మందికి ఉద్యోగాలివ్వొచ్చని కృష్ణయ్య అన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ విదేశీ పర్యటన షెడ్యూల్ ఖరారు

హైదరాబాద్: జనవరి15ప్రజావినికిడి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారు అయ్యింది. దీని కోసం అధికారుల అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే, సిఎం రేవంత్ విదేశీ పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. నేడు (గురువారం) రాత్రి 10.50 గంటలకు ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరి 17వ తేదీ ఉదయం 6 గంటలకు సింగపూర్‌లోని చాంగీ ఎయిర్ పోర్టుకు సిఎం రేవంత్ చేరుకుంటారు. సింగపూర్‌లో సిఎం రేవంత్ మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. అక్కడ జరిగే బిజినెస్ మీట్‌లో సిఎం పాల్గొంటారు. పలువురు పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అవుతారు.అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే స్పోర్ట్ యూనివర్శిటీకి సంబంధించి సింగపూర్‌లో ఉన్న స్పోర్ట్ యూనివర్శిటీని సిఎం సందర్శిస్తారు. ఆ యూనివర్శిటీకి సంబంధించి పలు విషయాలను ఆయన తెలుసుకోనున్నారు. అలాగే షాపింగ్ మాల్స్, స్టేడియాల నిర్మాణాలను సిఎం పరిశీలించనున్నారు. అనంతరం ఈ నెల 20వ తేదీ తెల్లవారుజామున సింగపూర్ నుంచి బయలుదేరి, జూరిచ్‌కు ముఖ్యమంత్రి చేరుకుంటారు.అక్కడ మూడు రోజుల పాటు దావోస్‌లో జరిగే సదస్సులో తెలంగాణ తరుపున రేవంత్ రెడ్డి పాల్గొంటారు. జూరిచ్ పర్యటన తర్వాత 23వ తేదీన రాత్రి దుబాయ్‌కి సిఎం రేవంత్ వెళతారు. దుబాయ్‌లో ఒక రోజు పర్యటన అనంతరం ఈ నెల 24వ తేదీన ఉదయం 8.25 గంటలకు హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి సిఎం తిరిగి రానున్నారు. ఈ కార్యక్రమంలో సిఎం పాల్గొని తెలంగాణకు పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకువచ్చే ప్రయత్నం ముఖ్యమంత్రి చేయనున్నారు.

# ప్రజాధనంతో సైకిల్ ట్రాక్‌లా

## పిటిషనర్‌పై సుప్రీం ఆగ్రహం



న్యూఢిల్లీ,జనవరి15ప్రజావినికిడి:
ప్రభుత్వం వద్ద ఉన్న డబ్బుతో దేశం అంతా సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు చేయాలని పిటిషన్ వేసిన వ్యక్తిపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖజానా నుంచి వచ్చే డబ్బును పేదలకు ఇళ్లు, ఆరోగ్యం, విద్యా మొదలైన సౌకర్యాలు కల్పించడానికి వినియోగించాలా లేక దేశంలో సైకిల్ ట్రాక్‌లు వేయడానికి ఉపయోగించాలా అని పిటిషనర్‌ను ప్రశ్నించింది. అనేక నగరాల్లో పేద ప్రజలు సరైన నివాసాలు లేక మురికి వాడల్లో నివసిస్తున్నారని.. వారికి సరైన ఆరోగ్య, విద్యా సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేసింది. దేశ ప్రజల సమస్యలు వదిలేసి సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు గురించి న్యాయస్థానాన్ని ఆశ్రయించిన మీ ఆలోచన చాలా గొప్పదని చురకలు అంటించింది. పిటిషనర్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ ఎంపిక చేసిన నగరాలు, పట్టణాలలో ప్రాథమిక మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించే అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ స్కీమ్‌ను ప్రస్తావించారు. దీని కింద అనేక రాష్ట్రాల్లో సైకిల్ ట్రాక్‌లు ఏర్పాటు చేశారని తెలిపారు. చలి కాలంలో విపరీతమైన మంచు, వాయుకాలుష్యం వల్ల దేశ రాజధానిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని..సైకిల్ ట్రాక్‌లు నిర్మించడం వల్ల వాటిని కొంత మేరకు నివారించే అవకాశం ఉందని పేర్కొన్నారు. పిటిషనర్ కోరిన విధంగా ప్రభుత్వాలు చేస్తాయని అనుకోవడం అతడి పగటి కలే అవుతుందని పేర్కొంటూ.. న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది.

# మరింత కనిష్టస్థాయికి రూపాయి మారకం

## డాలర్‌తో రూపాయి విలువ 86.70 స్థాయికి చేరిక

న్యూఢిల్లీ,జనవరి15ప్రజావినికిడి:
డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ భారీగా పడిపోయింది. మంగళవారం నాడు రూపాయి ఏకంగా 66 పైసలు క్షీణించింది. గత రెండేళ్లలో ఇంత స్థాయిలో రూపాయి విలువ పడిపోవడం ఇదే మొదటిసారి. అంతేకాకుండా, గతంలో 2023 ఫిబ్రవరి 6న రూపాయి 68 పైసలు తగ్గింది. ఇప్పుడు మళ్లీ ఆ స్థాయిలో క్షీణించి ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ వద్ద రూపాయి విలువ 86.70 స్థాయికి చేరింది. ఇది రూపాయి చరిత్రలో అతి కనిష్ఠ స్థాయిగా నిలిచింది. భారతీయ కరెన్సీ గత కొన్ని రోజులుగా డాలర్ ముందు నిలదొక్కుకోలేకపోతోంది. అమెరికా మార్కెట్‌లో ఉద్యోగ వృద్ధి అంచనాలకు మించి నమోదవడంతో డాలర్‌కు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఫారెక్స్ మార్కెట్ నిపుణుల అంచనా ప్రకారం, ఎగుమతుల కంటే దిగుమతులే అధికంగా ఉండటం,



అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు రూపాయి పతనానికి ప్రధాన కారణాలుగా ఉన్నాయని చెబుతున్నారు.ఒబెనీ ఖీ।జీట: ఐజూతి ఆ।ల: ఏంటి భయ్యా.. ఆయనను కపిల్ దేవ్ అంత మాట అనేశాడురూపాయి పతనం భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపించే అవకాశం ఉంది. దిగుమతుల ఖర్చులు పెరగడం వల్ల ద్రవ్యోల్బణం మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇది సామాన్య ప్రజలకు నష్టాన్ని కలిగించే పరిస్థితి. మరోవైపు రూపాయి పతనంపై రాజకీయ ప్రకంపనలు కూడా రేగాయి. అధికార బీజేపీ మాత్రం రూపాయిని ప్రపంచవ్యాప్తంగా అత్యంత స్థిరమైన కరెన్సీల్లో ఒకటిగా చెబుతుండగా.. విపక్ష కాంగ్రెస్ దీనిపై విమర్శలు గుప్పిస్తోంది. దేశ ఆర్థిక పరిస్థితిని బీజేపీ పూర్తిగా విస్మరించిందని, రూపాయి విలువ మసిబూసి మారేడుకాయలా మారుతోంది అంటూ కాంగ్రెస్ సభ్యులు వ్యాఖ్యానించారు.ఇకపోతే, ప్రస్తుత పరిస్థితుల్లో రూపాయి విలువను నిలబెట్టేందుకు ప్రభుత్వ విధానాలలో మార్పులు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఎగుమతులను ప్రోత్సహించే చర్యలు తీసుకోవడం, దిగుమతులపై నియంత్రణలు విధించడం వంటి చర్యలు రూపాయి విలువను కొంతవరకు స్థిరంగా ఉంచవచ్చు.

# 20న ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు

**భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం**

**ప్రపంచవ్యాప్తంగా ప్రముఖుల హాజరు**

**భారత్ తరఫున విదేశాంగా మంత్రి జైశంకర్ హాజరు**

**టెక్ దిగ్గజాలు సైతం హాజరవుతున్నట్లు సమాచారం**

వాషింగ్టన్,జనవరి15ప్రజావినికిడి:
అమెరికా అధ్యక్షుడిగా మరోమారు విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. అధికార మార్పిడి కార్యక్రమం సులువుగా సాగేలా బైడెన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అమెరికా అధ్యక్ష బాధ్యతల స్వీకార కార్యక్రమానికి బిలియనీర్లు, టెక్ దిగ్గజాలు ఎలాన్‌మస్క్, మార్క్ జుకర్‌బర్గ్ , జెఫ్ బెజోస్ హాజరవుతారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. వీరే కాకుండా అనేకమంది దేశవిదేశాల ప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతారు. జనవరి 20న అమెరికా



47వ నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్ ఫ్రంట్ ప్రాంతం వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రపంచ దేశాల అధినేతలు ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి రానున్నట్లు సమాచారం. కాగా ఈ కార్యక్రమంలో భారత్ తరఫున విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ హాజరుకానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్‌కు, ట్రంప్‌నకు పొసిగేది కాదు. బెజోస్ యాజమాన్యంలోని వాషింగ్టన్ పోస్ట్ దిన పత్రిక ట్రంప్ విధానాలను విమర్శించేది. మెటా అధిపతి మార్క్ జుకర్‌బర్గ్‌కు, ట్రంప్‌నకు మధ్య కూడా విభేదాలు ఉండేవి. 2021లో అమెరికా పార్లమెంటు భవనంపై ట్రంప్ అనుయాయులు దాడి చేయడంతో ఆయన్ను ఫేస్ బుక్ నుంచి బహిష్కరించారు. 2023లో ట్రంప్ ఫేస్ బుక్ ఖాతాను పునరుద్ధరించారు. అయినా జుకర్ బర్గ్‌పై ట్రంప్ విరుచుకుపడేవారు. కానీ, ఇప్పుడు ఉభయుల మధ్య సయోధ్య సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ట్రంప్ తిరిగి అధ్యక్షుడిగా ఎన్నికవడంతో ఈ టెక్ దిగ్గజాలు పాత విభేదాలను పక్కనపెట్టి ఆయనకు దగ్గరవుతున్నారు. ట్రంప్ పదవీ స్వీకార సమయంలో వేడుకలు, ఇతర ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహణ నిధికి ఇప్పటికే జెఫ్ బెజోస్, జుకర్ బర్గ్ మొదలైనవారు విరాళాలు ఇచ్చారు. అమెజాన్ ప్రైమ్‌లో ట్రంప్ పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం వీరిరువురూ ట్రంప్‌ను వ్యక్తిగతంగా కలిసి చర్చలు జరిపారు.

# సౌదీ అరేబియాలో కిషన్ రెడ్డి పర్యటన

## ఘనంగా స్వాగతంపలికిన ప్రవాస భారతీయులు



హైదరాబాద్, జనవరి15ప్రజావినికిడి: ::సౌదీ అరేబియాలో భారతీయులు అందులో తెలుగు ప్రవాసీయులు కేవలం ఉపాధికి మాత్రమే పరిమితం కాకుండ వాణిజ్య, పరిశ్రమ రంగాలలో కూడా ఎదుగుతుండడం ఎంతో సంతోషం అని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిఅన్నారు. కుటుంబ సమేతంగా న్యూఢిల్లీలో సంక్రాంతి పండుగ జరుపుకోంటున్న తనను.. ప్రధాని నరేంద్ర మోదీ, వాణిజ్య మంత్రి పియూష్ గోయెల్ తో కలిసి తన ఇంటికు వచ్చి పండుగ జరుపుకోన్న తర్వాత భారత–సౌదీ సంబంధాల పటిష్ఠతలో తన సౌదీ పర్యటన ముఖ్యమని చెప్పారని అన్నారు. రియాధ్ లో ప్రవాసీయులు బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పండుగ మధ్యలో తాను సౌదీకి రావాల్సి వచ్చిందన్నారు. అయితే, మిగిలిన సంక్రాంతిని తోటి తెలుగు వారి మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సంక్రాంతి మధ్యలో సౌదీ అరేబియా వెళ్లారు. ఖనిజ భవిష్యత్తుపై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొనడానికి వెళ్లారు. ఈ సందర్భంగా సౌదీ అరేబియా లోని తెలుగు ప్రవాసీ సమాజం కిషన్ రెడ్డికి నీరాజనం పలికింది. సౌదీలోని ప్రముఖ తెలుగు ప్రవాసీ సంఘం సాటా సెంట్రల్ ప్రతినిధులు రంజీత్, ముజ్జమ్మిల్, సుచరిత, ఆనందరాజు, పోకూరి ఆనంద్, శివారెడ్డి, సత్తిబాబులతో పాటు తెలుగు కళా క్షేత్రం అధ్యక్షులు రేవల్ అంథోని, విజయ చౌదరి, తెలుగు అసోసియెషన్ ఆఫ్ సౌదీ అరేబియా (తాసా) అధ్యక్షుడు స్వర్ణ తిరుపతి స్వామి, ఉర్దూ టోస్ట్ మాస్టార్స్ ప్రతినిధులు మోబీన్, వాసీఫ్ హైదరాబాద్ నగరానికి చెందిన ప్రవాసీ ప్రముఖులు సుల్తాన్ మజ్హరోద్దీన్ తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రవాసీ ప్రముఖులు కూడ ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.

20 నిమిషాల పాటు ప్రసంగించి మంత్రి వెళ్ళిపోతారని నిర్వహకులు ప్రకటించినా తెలుగు వారి అప్యాయతతో రెండు గంటల పాటు కిషన్ రెడ్డి అందరితో కలిసి మెలిసి గడిపారు. తొలిసారి తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒక కేంద్ర మంత్రి సౌదీకు వచ్చి ఆత్మీయంగా గడపడం అనందం కల్గించిందని అనేక మంది తెలుగు ప్రవాసీయులు ఈ సందర్భంగా పెర్కోన్నారు. ఈ కార్యక్రమాన్ని భారతీయ ఎంబసీ సౌజన్యంతో రియాధ్ లోని హైదరాబాద్ నగరానికి చెందిన వ్యాపారవేత్త మోహమ్మద్ నయిామోద్దీన్ నిర్వహించారు.

# అరవింద్ కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు!

**ఖలిస్థానీ సానుభూతిపరులు దాడి చేసే అవకాశముందని నిఘా వర్గాల సమాచారం**

**అనుమానాస్పద వ్యక్తుల కదలికలను పరిశీలిస్తున్న ఢిల్లీ పోలీసులు**

**దేవుడిపై ఉన్న విశ్వాసమే తనను కాపాడుతుందన్న కేజ్రీవాల్**

న్యూఢిల్లీ, జనవరి15ప్రజావినికిడి:
ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరించినట్లుగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. పాక్ ఐఎస్ఐ మద్దతుతో ఖలిస్థానీ సానుభూతిపరులు ఆయనపై దాడి చేసేందుకు కుట్ర పన్నారని ఢిల్లీ పోలీసులను నిఘా వర్గాలు హెచ్చరించినట్లుగా తెలుస్తోంది. దీంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు. భద్రతను సమీక్షించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. తన ప్రాణాలకు ముప్పు ఉందని వస్తున్న వార్తలపై కేజ్రీవాల్ స్పందించారు. దేవుడిపై తనకు



ఉన్న విశ్వాసమే తన ప్రాణాలను కాపాడుతుందన్నారు.

# తిరుమలలో విషాద ఘటన

## మూడో అంతస్థుపై నుంచి పడి బాలుడు మృతి



తిరుపతి జనవరి15ప్రజావినికిడి: శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధి తిరుమలలో మరో ఘోరం జరిగింది. తిరుమల ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న యాత్రికుల వసతిగృహ సముదాయం రెండో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తూ పడి మూడేళ్ల బాలుడు మృతిచెందాడు. కడప చిన్నచౌక్ ప్రాంతానికి చెందిన శ్రీనివాసులు , కృష్ణవేణి దంపతులు తమ ఇద్దరు కుమారులతో కలిసి శ్రీవారి దర్శనార్థం జనవరి 13న తిరుపతికి చేరుకున్నారు. ఈనెల 14న స్వామివారి దర్శనానికి సంబంధించిన టోకెన్లను తిరుపతిలో ఈనెల 16వ తేదీకి కేటాయించారు. ఇవాళ(బుధవారం) ఉదయం తిరుమల చేరుకున్న ఆ కుటుంబం.. పద్మనాభ నిలయంలో లాకర్ పొందారు. అనంతరం వరాహస్వామిని దర్శించుకుని తిరిగి మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో పద్మనాభ నిలయానికి చేరుకున్నారు. అయితే సాయంత్రం 5 గంటలకు అన్నతో కలిసి సరదాగా ఆడుకుంటున్న చిన్నారి సాత్విక్ శ్రీనివాసరాజు ప్రమాదవశాత్తూ రెండో అంతస్తు పైనుంచి పడిపోయాడు. అంత ఎత్తు నుంచి పడడంతో బాలుడికి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో తల్లిదండ్రులు గాయపడిన కుమారుడిని హుటాహుటిన ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స చేస్తుండగానే చిన్నారి సాత్విక్ ప్రాణాలు కోల్పోయాడు. దీంతో శ్రీనివాస్, కృష్ణవేణి దంపతులు గుండెలు పగిలేలా రోధిస్తున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు ఇక తిరిగి రాడని తెలిసి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కాగా, జనవరి 8న రాత్రి జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతిచెందగా.. పలువురు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. తాజాగా మరో ప్రాణం పోవడంతో తిరుమల ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.


# సొంతూళ్ల నుండి నగరానికి తిరుగు పయనం

## తిరిగొచ్చే వారి కోసం నెలాఖరు వరకు ప్రత్యేక రైళ్లు, బస్సు సర్వీసులు


హైదరాబాద్ :జనవరి15ప్రజావినికిడి:
సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్ళిన జనం తిరిగి నగర బాటపట్టారు. సొంతూళ్ల నుండి పట్నం బాట పట్టిన వారి కోసం దక్షిణ ప్రత్యేక రైళ్లు, ప్రత్యేక బస్సు సర్వీసులను ఆయా సంస్థలు ఈ నెలాఖరు వరకు నడుపుతున్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం హైదరాబాద్ నగరానికి వచ్చి స్థిరపడిన వాళ్లు సంక్రాంతి పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచే గాకుండా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వారంతా పల్లెల్లో బంధుమిత్రుల మధ్య సంక్రాంతి పండుగను జరుపుకోవడానికి తమ సొంతూళ్లకు వెళ్లిపోవడంతో నగరంలో జనసంచారం బాగా తగ్గిపోయింది.రెండు రోజులు ప్రశాంతంగా కనిపించిన నగర రోడ్లపై మళ్ళీ జనసంచారం క్రమంగా పెరుగుతోంది. సొంతూళ్లకు వెళ్లిన వారంతా తిరుగుపయనమవ్వడంతో వారి కోసం ఆర్‌టిసి, రైల్వే సంస్థలు ప్రత్యేక సర్వీసులను నడిపిస్తున్నాయి. పండుగకు సొంతూళ్లకు వెళ్లేందుకు రెగ్యులర్ సర్వీసులతో పాటు భారీ సంఖ్యలో ప్రత్యేక సర్వీసులను నడిపిన ఆయా సంస్థలు పండుగ అయిపోవడంతో తిరుగు పయనమవుతున్న వారి కోసం ప్రత్యేక సర్వీసులను ఈ నెలాఖరు వరకు నడుపనున్నట్లు వెల్లడించాయి. సంక్రాంతి సీజన్‌లో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 188 ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఇప్పటికే సుమారు 100కు పైగా ప్రత్యేక రైళ్లను నడిపించినట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. వీటితో పాటు దక్షిణ మధ్య రైల్వే జోన్ మీదుగా మరో 178 ప్రత్యేక రైళ్లు వెళతాయి. వీటితో పాటు రెగ్యులర్‌గా నడిచే సర్వీసులు యథావిధిగా ప్రయాణికులను చేరవేస్తుంటాయని దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది.భారీ సంఖ్యలో ప్రయాణికులు సొంతూళ్లకు తరలివెళ్లడంతో తిరిగి వచ్చేందుకు సైతం ప్రత్యేక రైళ్లను అందుబాటులో ఉంచినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. బుధవారం నుంచే ప్రత్యేక రైళ్లను అందుబాటులో ఉంచామని ఈ నెలాఖరు వరకు ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయని రైల్వే అధికారులు చెప్పారు. దైవ దర్శనాలకు వెళ్లే వారు సైతం ఈ ప్రత్యేక రైళ్లను వినియోగించుకోవాలని రైల్వే అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రత్యేక రైళ్లతో పాటు, సాధారణ రైళ్లకు అదనపు బోగీలను కూడా ఏర్పాటు చేశామని వెల్లడించారు.ప్రయాణికుల కోసం టిజిఎస్ ఆర్‌టిసి 6,432 ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నట్లు ప్రకటించింది. తిరిగి వచ్చే ప్రయాణికులతో మహబూబ్‌నగర్, కరీంనగర్, వరంగల్, మెదక్ తదితర ప్రాంతాల నుంచి రద్దీ పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ నెల 17, 18, 19, 20వ తేదీల్లో రద్దీ ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. అందుకు అనుగుణంగా రెగ్యులర్ సర్వీసులతో పాటు అదనపు సర్వీసులను కూడా అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. ఎపి రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు రిజర్వేషన్‌లు ఈ నెల 17వ తేదీ నుంచి మొదలైనట్లు టిజిఎస్ ఆర్‌టిసి తెలిపింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్‌టిసి బస్సులను అందుబాటులో ఉంచుతామని రంగారెడ్డి రీజనల్ మేనేజర్ శ్రీలత తెలిపారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613






సంక్రాంతి పండుగ సందర్భంగా గొబ్బెమ్మలు పెట్టి పాలు పొంగించి అనంతరం చిన్నారికి భోగి పండ్లు పోస్తున్న దృశ్యాలు.





# కోటి రూపాయలు కోడి పందెం

### నెమలి, రసంగి పుంజులు బరిలోకి
### గెలిచిన నెమలి పుంజు
### కోడి పందేన్ని వీక్షించేందుకు భారీగా తరలివచ్చిన పందెం రాయుళ్లు



హైదరాబాద్ జనవరి15(ప్రజావినికిడి: : ఎపిలోని పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో కోటి రూపాయల కోడి పందెం పోటీలో గుడివాడ ప్రభాకర్ రావు, రత్తయ్య నెమలి పుంజు, రసంగి పుంజులను బరిలోకి దిగారు. హెూరాహెూరీగా సాగిన పందెంలో గుడివాడ ప్రభాకర్‌కు చెందిన నెమలి పుంజు గెలిచింది. కోటి రూపాయల కోడి పందేన్ని వీక్షించేందుకు పందెంరాయుళ్లు, ప్రజలు భారీగా తరలివచ్చారు.సంక్రాంతి వచ్చిందంటే రత్తయ్య పెంచిన పందెం కోళ్లకు భలే గిరాకీ ఉంటుంది. 20 ఏళ్లుగా పందెం కోళ్లను పెంచుతున్న రత్తయ్య కోళ్లకు పందాల్లో సక్సెస్ రేటు అందరికంటే అధికం. అలాంటి రత్తయ్య పందెం కోడి బరిలో కనీస పోటీ కూడా ఇవ్వకుండానే మట్టి కరవడంతో పందెం రాయుళ్లు భారీగా డబ్బు కోల్పోయిన ట్లుగా తెలుస్తోంది.సంక్రాంతి సందర్భంగా ఆంధ్రాలో వందల కోట్ల రూపాయలు బెట్టింగ్‌లో చేతులు మారాయి. సంక్రాంతికి సొంతూర్లకు వెళ్లిన వారిలో కోడి పందాల మోజులో జేబులు ఖాళీ చేసుకున్న వారు లబోదిబోమంటుండగా, గెలిచినోళ్లు మాత్రం సంబరాలు చేసుకుంటున్నారు. ఆంధ్రాలో 450 కి పైగా కోడి పందాల బరులు నిర్వహించగా దాదాపు 500 కోట్లకు పైగా బెట్టింగ్‌లు జరిగినట్లుగా సమాచారం.

# నెలాఖరులోగా పదవుల భర్తీ

**నామినేటెడ్ పదవుల భర్తీకి నిర్ణయం**
**త్వరలో పూర్తిస్థాయిలో పిసిసి కార్యవర్గం**
**ఏర్పాటు కష్టపడి పని చేసే నిజమైన**
**కార్యకర్తలకే డిసిసి అధ్యక్ష పదవి**
**త్వరలో రాహుల్ రాష్ట్ర పర్యటన**
**సూర్యాపేట లేదా ఖమ్మంలో సంవిధాన్**
**బచావో ర్యాలీ నెలాఖరులో కులగణన**
**నివేదిక త్వరలో స్థానిక ఎన్నికలు**
**ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి**
**వేణుగోపాల్‌తో సమీక్షా సమావేశం**
**అనంతరం పిసిసి సారథి**
**మహేశ్‌కుమార్‌గౌడ్ వెల్లడి**
**కొందరు మంత్రుల పనితీరుపై**
**అసంతృప్తి వ్యక్తం చేసిన హైకమాండ్**

హైదరాబాద్ జనవరి15(ప్రజావినికిడి:
ఈ నెలాఖరు లే దా ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో సూ ర్యాపేట లేదా ఖమ్మంలో భారీ ర్యాలీ నిర్వహిం చ నున్నట్లు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌ డ్ తెలిపారు. సంవిధాన్ బచావో (రాజ్యాంగం పరిరక్షణ) ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొననున్నట్టు ఆయన పేర్కొన్నారు. దీంతోపాటు ఈ నెలాఖరు కల్లా నామినేటేడ్ ప ద వులను భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆ యన చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభు త్వ పనితీరుపై ఢిల్లీలో ఏఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ సమీక్ష జరిపారు. అనంతరం టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లా డుతూ పిసిసి కార్యవర్గం ఏర్పాటు పూర్తి చేయా లని నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే నిజమైన కార్యకర్తలకే జి ల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్ష పదవులి వ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు పిసిసి అధ్యక్షుడు పేర్కొన్నారు.

డిసిసి అధ్యక్షులు ప్రతిపాదించి, సి ఫార్సు చేసే వారికే ప్రాధాన్యతనిచ్చి, వచ్చే ఎన్ని కల్లో టికెట్లు ఇవ్వాలని అధిష్టానం నిర్ణయించిం దని ఆయన తెలిపారు. ఈనెలాఖరులోగా డెడికే షన్ కమిషన్ బిసి కులగణనపై నివేదిక అందచే యనుందని ఆయన అన్నారు. త్వరలో జరగను న్న జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజ యం దిశగా సమష్టిగా సన్నద్ధం కావాలని కెసి వే ణుగోపాల్ దిశానిర్దేశం చేసినట్టుగా ఆయన పేర్కొన్నారు. మంత్రివర్గ విస్తరణ, మార్పులు, చేర్పులు పై అధిష్టానం, ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ పని తీరు భేషుగ్గా ఉందని పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ప్రశంసించారని మహేశ్ కుమార్ చెప్పారు. కష్టపడి పనిచేస్తూ ప్రజల్లో ఉన్న వారికే పార్టీ పదవులు వరిస్తాయని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై అధిష్టానం ఫోకస్ పెట్టింది. అందులో భాగంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ పనితీరుపై ఢిల్లీలో ఏఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ బుధవారం సమీక్ష జరిపారు. సంస్థాగత అంశాలతో పాటు శాఖల వారీగా కెసి వేణుగోపాల్ నివాసంలో ఈ కీలక సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహా, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క, జూపల్లి కృష్ణారావు, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో భాగవగా మంత్రివర్గ విస్తరణ, పిసిసి కార్యవర్గ ఏర్పాటు, నామినేటెడ్ పదవుల భర్తీ, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి చర్చించారు. దీంతోపాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫిబ్రవరిలో తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించి ఢిల్లీలో కెసివేణుగోపాల్ తో రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు చర్చించారు. దీంతోపాటు శాఖల వారీగా సమీక్షతో పాటు ప్రతి మంత్రితోనూ కెసి వేణుగోపాల్ ముఖాముఖి నిర్వహించి వారితో ఈ ఏడాది కాలంలో వారు చేపట్టిన అభివృద్ధి గురించి కెసి వేణుగోపాల్‌కు వారిని అడిగి తెలుసుకున్నట్టుగా సమాచారం. ఆరు గ్యారంటీల్లో అమలు చేసిన పథకాలు, ఇంకా అమలు చేయని పథకాల గురించి ఆయన ఆరా తీసినట్టుగా తెలిసింది.

ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుపై అధిష్టానం ఇప్పటికే సీక్రెట్ సర్వే నిర్వహించింది. ఇందులో పలువురు మంత్రుల పనితీరుపై అధిష్టానం అసంతృప్తితో ఉన్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణపై చాలా కాలంగా అధిష్టానం అన్ని కోణాల్లో లెక్కలు వేసుకుంటోంది. ఈ నేపథ్యంలో మంత్రుల పనితీరు ఆధారంగా కొంతమందిని తప్పిస్తారన్న ప్రచారం సైతం జోరుగా వినిపిస్తోంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన పీఏసీ సమావేశంలోనూ రాష్ట్ర నేతలకు కెసి వేణుగోపాల్ వార్నింగ్ ఇచ్చిన నేపథ్యంలో ఢిల్లీలో జరిగిన సమీక్ష



ప్రాధాన్యత సంతరించుకుంది.
గురించి ఆయన ఆరా తీసినట్టుగా తెలిసింది.
%ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుపై అధిష్ఠానం ఇప్పటికే సీక్రెట్ సర్వే నిర్వహించింది. ఇందులో పలువురు మంత్రుల పనితీరుపై అధిష్ఠానం అసంతృప్తితో ఉన్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణపై చాలా కాలంగా అధిష్ఠానం అన్ని కోణాల్లో లెక్కలు వేసుకుంటోంది. ఈ నేపథ్యంలో మంత్రుల పనితీరు ఆధారంగా కొంతమందిని తప్పిస్తారన్న ప్రచారం సైతం జోరుగా వినిపిస్తోంది. ఇటీవల రాష్ట్రంలో జరిగిన పీఏసీ సమావేశంలోనూ రాష్ట్ర నేతలకు కేసీ వేణుగోపాల్ వార్నింగ్ ఇచ్చిన నేపథ్యంలో ఢిల్లీలో జరిగిన సమీక్ష ప్రాధాన్యత సంతరించుకుంది.

### ఫిబ్రవరిలో రాష్ట్రానికి రాహుల్‌గాంధీ

సమావేశం అనంతరం టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో సూర్యాపేట లేదా ఖమ్మంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. సంవిధాన్ బచావో (రాజ్యాంగం పరిరక్షణ) ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొననున్నట్టు ఆయన పేర్కొన్నారు. దీంతోపాటు ఈ నెలాఖరు కల్లా నామినేటేడ్ పదవులను భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా పిసిసి కార్యవర్గం ఏర్పాటు పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామని పిసిసి అధ్యక్షుడు తెలిపారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే నిజమైన కార్యకర్తలకే జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్ష పదవులివ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

డిసిసి అధ్యక్షులు ప్రతిపాదించి, సిఫార్సు చేసే వారికే ప్రాధాన్యతనిచ్చి, వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలని అధిష్ఠానం నిర్ణయించిం దని ఆయన తెలిపారు. వచ్చే జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం దిశగా సమష్టిగా సన్నద్ధం కావాలని కెసి వేణుగోపాల్ దిశానిర్దేశం చేసినట్టుగా ఆయన పేర్కొన్నారు. మంత్రివర్గ విస్తరణ, మార్పులు, చేర్పులు పై అధిష్టానం, ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకుంటారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ పని తీరు భేషుగ్గా ఉందని పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ప్రశంసించారని మహేశ్ కుమార్ చెప్పారు. కష్టపడి పనిచేస్తూ ప్రజల్లో ఉన్న వారికే పార్టీ పదవులు వరిస్తాయని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు.

# నా గురించి మీ నేతలను అడిగి తెలుసుకో

### ఎంపి అర్వింద్ కుమార్‌కు
### మంత్రి తుమ్మల బహిరంగ లేఖ



ఖమ్మం జనవరి15(ప్రజావినికిడి:
కేంద్ర ప్ర భుత్వం పసుపు బోర్డును ఏర్పాటు చేసిన సం దర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తు మ్మల నాగేశ్వర్ రావు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి క్రతజ్ఞతలు తెలిపిన విషయంపై నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం బహిరంగ లేఖను విడుదల చేసి తీ వ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అరవింద్ చేసి న వ్యాఖ్యలను ఆయన విచక్షణకు వదిలివేస్తున్నానని ఆ లేఖలో పేర్కొంటూ అభినందనలు తెలపడం కూడా తప్పేనా? అని ఆయన ప్ర శ్నించారు. మంత్రి తుమ్మల విడుదల చేసిన బహిరంగ లేఖలోని అంశాలు యధావిధిగా ఈ కింది విధంగా ఉన్నాయి.

" నిజామాబాద్ రైతుల సుదీర్ఘ పోరాటం, చిరకాల నిరీక్షణ తర్వాత కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగానే కాక, ఒక రైతుగా నాకు ఎంతో ఆనందాన్ని కలిగించిన అంశం ఇది. ఈ సందర్భంగా పార్టీ, ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశాను. ఈ సందర్భంగా నా రాజకీయ జీవితం గు రించి మీరు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం%ొ% ఆక్షేపణీయం. ఈ స్థాయికి దిగజారి మీరు మాట్లాడతారని నేను ఊహించలేదు. నా రాజకీయ ప్రస్థానం పట్ల అవగాహన రాహిత్యమో, సమాచార లోపమో తెలియదు కానీ మీ వ్యాఖ్యలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు.

1983 నుండి ఈ నాటి వరకు నా రాజకీయ జీవితం తెరచిన పుస్తకం. పదవుల కోసం, పార్టీ టికెట్ల కోసం ఏనాడు, ఏ నాయకుడి వద్ద నేను మోకరిల్లింది లేదు%ొ% ఆత్మగౌరవాన్ని అమ్ముకున్నది లేదు. 40 ఏళ్ల నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రతిక్షణం ప్రజాహితమే తప్ప వ్యక్తిగత స్వార్థం లేదు%ొ% ఇకపై ఉండబోదు కూడా! ఆ నాడు నందమూరి తారక రామారావు లాంటి మహానుభావుడి నుండి నేడు రేవంత్ రెడ్డి వరకు ఏ కేబినెట్‌లో పని చేసినా, ఏ హెూదాలో విధులు నిర్వర్తించినా రాష్ట్ర అభివృద్ధి, రైతులు సంక్షేమం, పేదల పక్షపాతం తప్ప నాకు మరో ఎజెండా లేదు. చంద్రబాబు నాయుడు కావచ్చు%ొ% చంద్రశేఖర్ రావు కావచ్చు%ొ%రాజకీయంగా, సిద్ధాంత పరంగా నాతో విభేదించవచ్చు కానీ%ొ% ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల నా కమిట్ మెంట్‌ను ప్రశ్నించలేదు. నాయకుడు ఎవరైనా, పార్టీ ఏదైనా ప్రజాహితమే నా అభిమతంగా పని చేశాను. నన్ను పార్టీలో చేర్చుకోండి, నాకు టికెట్ ఇవ్వండి, నాకు పదవి ఇవ్వండని ఈ 40 ఏళ్ల ప్రయాణంలో ఏనాడు, ఎవరిని అడిగింది లేదు. నా వల్ల సమాజానికి మంచి జరగుతుంది.

రాష్ట్రంలో నిర్మించిన అన్ని రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులు (కాళేశ్వరం మినహా) నా ప్రమేయం లేకుండా జరిగింది లేదు. మీరు మొదటి సారి ఎన్నికల్లో నిలబడినప్పుడు, ప్రజలకు రాసిచ్చిన బాండ్ పేపరు గురించి నేనెక్కడా ప్రస్తావించలేదు. ఎందుకంటే అప్పుడు నేను నిర్వహిస్తున్న మంత్రిత్వ శాఖకు సంబంధం లేదు. తాజాగా నేను వ్యవసాయ శాఖ మంత్రి హెూదాలో జాతీయ పసుపు బోర్డు సాధించుకోవడం నా బాధ్యతగా భావించి కేంద్రంపై ఒత్తిడి తెస్తూ వచ్చాను. పసుపు బోర్డు ప్రకటించిన సందర్భంగా ప్రధాన మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపాను. దీంట్లో మీకున్న అభ్యంతరం ఏమిటి? మీ ఆవేదన, ఆక్రోశం దేని కోసం? బోర్డు ప్రకటన, ఏర్పాటు విషయంలో మీరు సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించలేదు.అయినా రైతుల ప్రయోజనాల దృష్ట్యా మేం సంయమనం పాటించాం. రాష్ట్ర ప్రభుత్వం తరపున బోర్డు ఏర్పాటు విషయంలో తగినంత సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఇదివరకే తెలియజేశాం.

ఇక బోధన్ చక్కెర కర్మాగారం గురించి మీరు ప్రస్తావించారు. అది రాష్ట్ర పరిశ్రమల శాఖ పరిధిలోని అంశం. ఐనా మంత్రివర్గ సభ్యుడిగా నా వంతు ప్రయత్నం చేస్తాను. సంబంధిత మంత్రితో మాట్లాడి, ఏం చేయాలి, ఎలా చేయాలో అది చేస్తాం. ఈ నేపథ్యంలో%ొ% స్థాయి దిగజార్చుకుని మీరు మాట్లాడిన మాటలు సరైనవి కావుఅని నేను భావిస్తున్నాను. రెండు పర్యాయాలు లోక్ సభ సభ్యుడిగా ఎన్నికైన మీరు ఇంతటి అధమ భాషను వాడటం సభ్యత అనిపించుకోదు. పరిపక్వతలేని మాటలు మాట్లడకుండా రాజకీయ పరిజానంతో మాట్లాడితే బాగుంటుందని హితవు పలుకుతున్నాను. మీ వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ%ొ% వాటిని మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను." అని తుమ్మల విడుదల చేసిన బహిరంగ లేఖలో పేర్కొన్నారు.

### మోహన్‌బాబు యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత
## అవ్వతాత సమాధులను చూడటానికి ఎందుకు వెళ్లనివ్వరు : మనోజ్




తిరుపతిజనవరి15(ప్రజావినికిడి: : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీ వద్ద బుధవారం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సినీ నటుడు మంచు మనోజ్ యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. మా తాత, నాయనమ్మ సమాధులను చూసేందుకు వచ్చానని, అనుమతి కావాలని పోలీసులను మనోజ్ అడిగారు. కోర్టు ఆర్డర్ నేపథ్యంలో యూనివర్సిటీలోకి ఎవరు వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు. చిన్నప్పటి నుంచి తాత, నాయనమ్మ సమాధులను చూడాటానికి ఇక్కడికి వస్తున్నానని మనోజ్ తెలిపారు. గొడవ చేయాలని ఉద్దేశం తనకు లేదని, తనని ఎలా అడ్డుకుంటారని మంచు మనోజ్ ప్రశ్నించారు.అనవసరంగా రాద్ధాంతం చేయడం సరికాదని, అనుమతి ఇస్తే సమాధుల వద్దకు వెళ్లి దండం పెట్టుకుంటానని వివరణ ఇచ్చారు. పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో మనోజ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. పోలీసులతో చర్చలు జరిపిన అనంతరం అవ్వతాతల సమాధుల దగ్గరకు వెళ్లి మనోజ్ దంపతులు నివాళులర్పించారు. ఈ క్రమంలో మంచు విష్ణు, మనోజ్ బౌన్సర్ల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు పరిస్థితిని అదుపు చేయడంతో శాంతియుత వాతావరణం ఏర్పడింది. కాలేజీ ముందు ఉన్న దుకాణదారులు తమను తీవ్ర ఇబ్బందికి గురి చేస్తున్నారని మండిపడ్డారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# 90స్ మిడిల్ క్లాస్ బయోపిక్‌కి సీక్వెల్



గత ఏడాది 90 ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు దర్శకుడు ఆదిత్య హాసన్ టాలీవుడ్ నటుడు శివాజీ కీలక పాత్రలో నటించిన ఈ సిరీస్‌లో వాసంతిక, రోహన్, స్నేహల్ కామత్ కీలక పాత్రల్లో నటించారు. ఈటీవీ విన్‌లో విడుదలైన ఈ సిరీస్ సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ వెబ్ సిరీస్ అనంతరం దర్శకుడు ఆదిత్య హాసన్ ఆనంద్ దేవరకొండతో ఒక సినిమా చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్, ఫోర్చ్యున్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై నాగవంశీ ఈ సినిమాను నిర్మించబోతున్నాడు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌ను సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను సంక్రాంతి పండుగ కానుకగా పంచుకున్నారు మేకర్స్. ప్రోడక్షన్ 32 అంటూ వస్తున్న ఈ చిత్రం 90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ సీక్వెల్‌గా రాబోతుంది. ఇందులో శివాజీ చిన్న కొడుకు పాత్రలో ఆనంద్ దేవరకొండ కనిపించబోతున్నాడు. బేబీ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు దర్శకుడు ఆదిత్య హసన్ ప్రకటించాడు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వీడియోను మీరు కూడా చూసేయండి.

## 50 ఏళ్లు పూర్తిచేసుకున్న అన్నపూర్ణ స్టూడియోస్

### వైరల్ అవుతున్న నాగార్జున పోస్టు




టాలీవుడ్‌లో ఉన్న ప్రముఖ స్టూడియోస్‌లలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటి. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభమైన ఈ స్టూడియో నేటికి 50 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఏఎన్ఆర్ కొడుకు నాగార్జున ప్రత్యేక వీడియోను విడుదల చేశాడు. 50 ఏండ్ల క్రితం సంక్రాంతి నాడు ఈ స్టూడియో స్టార్ట్ అయినట్లు వీడియోలో పంచుకున్నాడు. ”రోడ్లు కూడా లేని టైంలో నాన్నగారు హైదరాబాద్‌కి వచ్చి ఇదంతా ఎలా స్థాపించారో నాకు ఇప్పటికి అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి ఎంతోమంది టెక్నీషియన్స్ కొత్త ఆర్టిస్ట్‌లు కొత్త కొత్త దర్శకులు ఇండస్ట్రీకి వచ్చారు. ఎంతో మందికి ఉపాధి కలిగించింది అన్నపూర్ణ స్టూడియోస్. ఈ స్టూడియోస్ ప్రారంభించి నేటీకి 50 ఏళ్లు పూర్తి చేసుకుందని తెలిపాడు. సంక్రాంతి పండుగరోజు ఈ స్టూడియో ప్రారంభం కాగా.. ప్రతి సంక్రాంతికి ఇక్కడకు వచ్చి అందరితో టిఫిన్ చేయడం ఆనవాయితీగా వస్తుందని ఇప్పుడు కూడా అది కొనసాగుతుందని నాగార్జున తెలిపాడు.




## గేమ్‌ఛేంజర్‌కు పైరసీ కష్టాలు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియార అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా వచ్చి వారం కూడా కాకుండానే లోకల్ ఛానల్‌లో ప్రసారం అయ్యింది. దీనికి సంబంధించిన స్క్రీన్ షాట్‌లను నెటిజన్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే ఈ విషయంపై స్పందించిన టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్ (ఎస్‌కేఎన్) ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక సినిమా వెనక కొన్ని వేల మంది శ్రమ దాగి ఉంటుందని తెలిపారు. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఒక సినిమా విడుదలై 4 నుంచి 5 రోజులు కాకుండానే లోకల్ కేబుల్ ఛానల్‌తో పాటు బస్సుల్లో ప్రసారం చేస్తున్నారు. ఈ విషయం తీవ్ర ఆందోళనకు గురి చేస్తుంది. సినిమా అంటే కేవలం దర్శకుడు, హీరో, నిర్మాతలే కాదు. ఇది నాలుగేండ్ల కృషి. ఇలా ఆన్‌లైన్ పైరసీ చేస్తున్నప్పుడు సినిమా విజయంపై ఆధారపడి జీవిస్తున్న డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల గురించి ఆలోచించండి. ఇలా చేయడం వలన చిత్ర పరిశ్రమ భవిష్యత్తుకు కూడా ముప్పు ఉంటుంది. ఈ చర్యలపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకునే టైం వచ్చింది. సినిమాను కాపాడడానికి, భరోసానివ్వడానికి అందరం కలిసి పని చేద్దాం చ%ఞుజమష్ట్రవజఱఅవమ్ఞు% అని ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. మరోవైపు నిర్మాత దిల్ రాజు కూడా ఈ సినిమాపై స్పందిస్తూ.. ప్రేక్షకులందరికీ మా చిత్రయూనిట్ తరపున ఒకటే విన్నపం. మా సినిమాను థియేటర్లోనే చూడండి. బస్సుల్లో కానీ.. లోకల్ ఛానల్‌లో కానీ చూసి పైరసీని ఎంకరేజ్ చేయకండి. అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.




## పోంగల్ స్పెషల్......జైలర్-2 టీజర్ రిలీజ్

కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం జైలర్. రజనీకాంత్‌కి చాలా రోజుల తర్వాత ఒక కమర్శియల్ బ్లాక్‌బస్టర్‌ని అందించింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకి సీక్వెల్ తీయబోతున్నట్లు దర్శకుడు నెల్సన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రీ ప్రోడక్షన్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా నుంచి పొంగల్ కానుకగా.. అనౌన్స్‌మెంట్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. హుకుం సాంగ్‌తో సాంగ్‌తో స్టార్ట్ అయిన జైలర్-2 టీజర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ టీజర్‌ను మీరూ చూసేయండి.



### పిక్ టాక్

## అందాల మిథాలి చౌహాన్ క్యూట్ లుక్స్..

## అనసూయ సంక్రాంతి లుక్స్.. చీరలో ఇలా క్యూట్ క్యూట్ గా..

అనసూయ భరద్వాజ తెలుగులో అత్యంత క్రేజ్ అందుకున్న యాంకర్ లలో ఒకరు. అలాగే నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది. తన అద్భుతమైన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో కేవలం యాంకరింగ్‌లోనే కాకుండా, సినిమాల్లో కూడా ఆమె సత్తా చాటింది. అనసూయ నటించిన ‘రంగస్థలం’లోని రంగమ్మత్త పాత్ర ఆమెకు బలమైన గుర్తింపును తెచ్చిపెట్టింది. ఆ తర్వాతి కాలంలో ఆమె వివిధ పాత్రల్లో కనిపిస్తూ ప్రేక్షకులను మెప్పించింది. వ ఇటీవల అనసూయ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న పతంగుల ఫోటోలు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. చీర కట్టులో సంప్రదాయ శైలిని ప్రదర్శిస్తూ, పతంగుల్ని చేతబట్టి ఆమె ఇచ్చిన హావభావాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఫోటోల్లో అనసూయ చీర కట్టుకు జతగా స్టైలిష్ లుక్స్, అందమైన మేకప్‌తో మరింత మెరిసిపోయింది. సొగసైన బ్లౌజ్ డిజైన్ ఆమె అందాన్ని మరింతగా హైలైట్ చేసింది. చీరతో బ్యూటీఫుల్ ఏంజెల్ లా కనిపిస్తూ, ఆమె సంక్రాంతి మూడ్‌ను ఫొటోల ద్వారా పూర్తి వివరంగా తెలియజేసింది. అనసూయ ఫోటోషూట్‌కి నెటిజన్ల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది. పతంగుల నేపథ్యంలో ఆమె ఇచ్చిన పొజ్‌లు, తన చిరునవ్వుతో అందాన్ని మరింత మెరుగు పరుస్తున్నాయి. చీరకట్టులో నేటివిటీ టచ్ చూపిస్తూ, హాయిగా కనిపిస్తున్న అనసూయ కొత్త తరహా ఫోటోషూట్‌కు సంబంధించిన ఫోటోలు కాస్త వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం అనసూయ సినిమాల ప్రాజెక్టులతో కూడా బిజీగా ఉంది. ఆమె నటిస్తున్న ప్రధాన ప్రాజెక్ట్‌లలో ‘ఫ్లాష్’ ఒకటి. ఈ సినిమాలో ఆమె పాత్రకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని తెలుస్తోంది. అంతేకాకుండా మరికొన్ని వెబ్ సిరీస్‌లు, షోస్‌కి కూడా అనసూయ తన ఆమోదాన్ని తెలిపినట్లు సమాచారం. వెండితెరపై ఆమె మరింత విభిన్న పాత్రల్లో కనిపించేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613